నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, సోమవారం 28 అక్టోబర్ 2024 | MAHABUBNAGAR NARAYANPET

- రైతుభరోసా అడిగితే చెప్పుతో కొడ తామం టలా..?
- కర్షకులపై ప్రభుత్వ కక్షసా ధిడు చర్యలు
- హామీలు అమలు చేసే వరకు వదిలే ప్రసక్తే లేదు
- పరి పాలన చేతగాక వ్యక్తి గత విమర్శలతో కాల క్షేపం
- 29న రైతు నిరసన సదస్సును విజయవంతం చేయాలి
- ముఖ్య కార్యకర్తల సమా వేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి

కురుమూర్తిస్వామి పట్టువస్త్రాల పనులు ప్రారంభం

అమరచింతలో కురుమూర్తిస్వామి పట్టువస్త్రాల పనులకు ప్రత్యేక పూజలు చేస్తున్న చేనేత కార్మికులు

అమర చిత, అక్టోబర్ 27 : కొలిచిన వారి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న కురుమూర్తిస్వామి పట్టువ స్త్రాల పనులను ఆదివారం మండల కేంద్రంలోని భక్తమార్కండేయస్వామి ఆలయంలో చేనేత కార్మికులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. పేదల తిరుపతిగా పేరుగాం చి కురుమూర్తి స్వామి ఉద్దాల ఉత్సవం వచ్చే నెలలో ప్రారంభం కానుండగా, పట్టువస్త్రాలను అమరచింత చేనేత కార్మికులు తయారు చేయడం అనవా యితీగా వస్తున్నది. అందులో భాగంగానే ఈ ఏడాది నిర్వహించే ఉద్దాల ఉత్సవానికి కురు మూర్తి స్వామితో పాటు పద్మావతి, అలివేలుమంగ ధరించే పట్టువస్త్రాలను అమరచింత చేనేత కార్మికులు నిమయనిష్టలు, ఉపవాసలతో తయారు చేస్తున్నారు. కార్య క్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, చేనేత కార్మికులు దేవర కొండ లచ్చన్న, మేర్వరాజు, పారుపల్లి చింతన్న, వగ్గ రామలింగం, యాద గిరి వీరన్న, సీతారాములు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పెద్దమందడి మండలం అమ్మపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

పెద్దమందడి, అక్టోబర్ 27 : అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు రైతు భరోసా అడిగితే రైతులను చెప్పుతో కొడ తామని అవమానించారని, అలాంటి వారి చెంప చెళ్లుమనేలా రైతు నిరసన సదస్సును జయప్రదం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దమందడి మండలంలోని అమ్మపల్లిలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నేతృత్వంలో రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతుకు పెట్టుబడి భారం కావొద్దనే ఉద్దేశంతో కేసీఆర్ ఎకరాకు రూ.5 వేలు పెట్టుబడి సాయంగా 11విడుతలు అందిం చినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ రైతులకు ఇబ్బం దులు లేకుండా రైతుబంధు ఇచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. పదేండ్లు సాగునీరు, పెట్టుబడిసాయం, ఎరు వులు, విత్తనాలకు ఢోకా లేకుండా కంటికి రెప్పలా కాపా డుకున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మంత్రి కోమటిరెడ్డి వెంక ట్ రెడ్డి రైతులు రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతానని అవమానించారని, ఇంకో మంత్రి రైతులను భయపెట్టాడని గుర్తు చేశారు. వానాకాలం సీజన్ రైతుభరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రక టించడం సిగ్గుచే టన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక వ్యక్తి గత విమర్శలతో కాల క్షేపం చేయడం తప్పా ప్రజా సంక్షేమానికి పాటుప డిన దాఖలాలు లేవన్నారు. రైతులకు ఇచ్చిన హామీలే కాకుండా వృద్ధులు, వితం తువులు, మహి ళలు, నిరు ద్యోగులకు ఎన్నో మాయమాటలు చెప్పి ఆరు గ్యారెంటీలతో అటకెక్కిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకపోతే బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. వందరో జుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఏడాది కావ స్తున్నా ఎన్ని గ్యారెం టీలు అమలు చేశారని ప్ర శ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే రాష్ట్ర ఖజానా ఏడింతలు పెరి గితేనే సాధ్యమవుతుందన్నారు. తలా తోక లేని హైడ్రా, మూసీ ముందర పెట్టుకొని ప్రజలను భయభ్రాం తులకు గురిచే స్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కొనసాగే నైతిక హక్కు లేదని, ప్రజలే రోడ్డుపైకి వచ్చిన చెప్తున్నారన్నారు. రాష్ట్ర ఆదా యాన్ని పెంచే ఆలో చన సీఎంకు, మంత్రులకు లేదని, ఆర్థిక వనరులు పూర్తిగా సన్నగిల్లి ఆదాయం పూర్తిగా తగ్గిపో యిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెర వేర్చాలని, కాంగ్రెస్ మోసాలను ఎండ గట్టేందుకు ఈనెల 29న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రైతు నిరసన సదస్సుకు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరవుతారని తెలిపారు. ప్రజలు, రైతులు స్వచ్ఛందంగా సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రఘుప తిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేణు, మాజీ ఎంపీపీలు మన్నె పుర్షోత్తం, దయాకర్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాగేంద్రయాదవ్, సింగిల్‌విండో ఉపా ధ్యక్షులు కుమార్‌యాదవ్, రామేశ్వర్‌రెడ్డి, జాన కీ రాములు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పం చులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ధాన్యం పైసలన్నా ఇస్తరా.. ఇవ్వరా..

వానకాలంలో పండిన వడ్లను కొను గోలు కేంద్రాల్లో అమ్ముకుంటే ప్రభుత్వం పైసలు ఇస్తాదా, లేదో గ్యారెంటీ లేదు సార్ అని పెద్దమందడికి చెందిన కృష్ణారెడ్డి అనే రైతు కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకొ చ్చారు. ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవడంతో ఈ అనుమానం వచ్చిందని ఆవేదనతో అడిగారు. రాష్ట్రంలో పరిస్థితి అయోమయంగా మారిందని, ఎందుకు ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామా అంటూ నైరా శ్యంలో ఉన్నారని మంత్రి నిరంజన్‌రెడ్డి బదులిచ్చారు.

పది నెలల్లోనే.. తేలిపోయింది

- కాంగ్రెస్ పాలన పూర్తిగా గాడి తప్పింది
- ఆ పార్టీ నేతల్లోనే నైరాశ్యం నెల కొన్నది
- ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్న రైతన్నలు
- పాలమూరు బిడ్డ సీఎం ఉన్నా ఒరిగింది శూన్యం
- 29న వనపర్తిలో రైతు నిరసన సదస్సు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ) : 'పది నెలల్లోనే కాంగ్రెస్ పరి పాలన చేతగానితనం బట్టబయలైంది.. ప్రభుత్వ పాలన పూర్తిగా గాడి తప్పింది.. ఇప్పటికే ప్రజల తోపాటు ఆ పార్టీ నేతల్లోనూ నైరాశ్యం నెల కొన్నది.. రైతులు సర్కారుపై కన్నెర్ర చేస్తున్నారు.. పాల మూరు బిడ్డ రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్నా ఒరి గిందేమీ లేదు'.. అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈనెల 29వ తేదీన వనపర్తిలో రైతు నిరసన సదస్సు చేపట్టిన నేప థ్యంలో ఆయన 'నమస్తే తెలంగాణ'తో ముచ్చటించారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చి వేచి చూశామని.. అయినా మార్పు రాక పోగా దేశానికి అన్నంపెట్టే రైతన్నలను నిలు వూ మోసం చేస్తుండడాన్ని సహించే ది లేదన్నారు. వ్యవసాయశాఖ మాజీ మంత్రిగా, రైతుబిడ్డగా అన్నదాతల బాధలను అర్థం చేసుకుని వనపర్తిలో రైతు నిరసన సదస్సు పెట్టక తప్పలేదన్నారు. అనతికాలంలోనే ఇంతలా రైతు వ్యతిరేకతను ఏ ప్రభుత్వం మూటగట్టుకో లేదని చెప్పారు.

ప్రశ్న : రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేసే పరిస్థితి రావడంపై మీ అభిప్రాయం?

జవాబు : కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు ఏనాడూ ఇంత కష్టం లేదు. పదేండ్ల పాలనలో అన్ని విధాలుగా అండగా నిలిచాం. ఇప్పుడిప్పుడే బలప డుతున్న రైతులను కాంగ్రెస్ మళ్లీ పాతా ళంలోకి తొక్కేలా వ్యవ హరిస్తున్నది. మోసపూరిత వాగ్దానాలకు మోసపో యారుని తెలు సుకున్నారు. ఎన్నికలకు ముందు తేదీలను ప్రకటించి చేస్తామన్న రుణమాఫీ, రైతుభరోసా పథకాలేవీ అమలు కానందునే తీవ్ర ఆగ్రహా వేశాలు పెరు గుతున్నాయి.

పది నెలల పాలనలోనే పథకాలన్నీ అమలు కాలేదనడం కరెక్టేనా?

ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా ప్రజలే ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, ఆచరిస్తున్న తీరు తెన్నులపై ప్రజలకు స్పష్టత వచ్చింది. కరెంట్ ఇవ్వక పోవడం, రైతుభరోసా డబ్బులు ఎగవేత, రుణమాఫీ జరిగిన తీరు, పింఛన్ల పెంపు చేయకపోవడం తదితర హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ మోసాన్ని గ్రహించే తిరు గుబాటు చేస్తున్నారు.

పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రి పాలనపై మీరేమంటారు?

పాల మూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నాడంటే ఏదో మంచి చేస్తారని ఆశించాం. పది నెలల్లో ఆ సంతోషం ఇసుమం తైనా లేకుండా పోయింది. పక్క జిల్లా నల్ల గొండలోని ఎస్ఎల్‌బీసీకి రూ.4 వేల కోట్లు కేటా యించడంపై ఏమాత్రం బాధ లేదు. కానీ పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కేటా యించక పోవడం అత్యంత బాధాకరం. చివరి దశలో ఉన్న ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేసి వట్టెంలో మోటర్లను నీట ముంచారు. పది లక్షల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టుపై పది నెలల్లో ఒక్క సమీక్ష కూడా నిర్వహించక పోవడం దుర్మార్గం. ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీకి 12 మంది ఎమ్మెల్యేలున్నా నోరు మెదపక పోవడం విడ్డూరం. ఈ పరిస్థితుల్లో సంతోషం ఎక్కడుం టుంది, ఎందుకుం టుంది.

పథకాల అమలులో వైఫల్యాలకు కారణాలేమని అనుకుంటున్నారు?

అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేకుం డానేఅనేక హామీలిచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో విఫలమ య్యారు. హామీల అమలు అటుంచితే పాలన పూర్తిగా గాడితప్పింది. గతంలో నుంచి కాంగ్రెస్‌లో ఉన్న సీనియర్ నాయకులు సైతం మనం ప్రజలకు చెప్పిందేమిటీ? చేస్తున్న డేమిటీ? అని ప్రభుత్వ పనితీరుపై నైరా శ్యంలో ఉన్నారు. ఇంకా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడపాలని చూస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పడం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఇంకా నాలుగేండ్లున్నది.. అప్పుడే రోడ్లమీదకు రావడంపై మీ అభిప్రాయం?

అధికారం కోసం వెంపర్లాడటం బీఆర్ఎస్ అభిమతం కాదు. పోరాడి సాధిం చుకున్న తెలంగా ణను ఆగ్రగా మిగా నిల బెట్టడమే ముఖ్యం. పదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వ న్‌గా నిలిపినం. నేడు హైదరాబాద్ అతలాకుతలం అవుతున్నది. అర్థం పర్థం లేని హైడ్రా, మూసీ సుందరీకరణ అంటూ హంగామాతో పీకల్లో తకు వెళ్లింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆర్థిక దివాలా అంచున సర్కారు ప్రయాణం సాగుతున్నది. రియల్ ఎస్టేట్ డమాల్ అన్నది. భూముల ధరలు పట్టణాలు, గ్రామాలన్న తేడా లేకుండా అమాంతం పడిపో యాయి. అన్ని వ్యాపారాలు కుదేలయ్యాయి. కాంగ్రెస్ పాలనలో కారుచీకట్లు కమ్ముకొని ప్రజలు భీ కొడుతున్నారు. దశా బ్దాలపాటు ఉద్యమ చరిత్ర ఉన్న బీఆర్ఎస్‌కు ఆటుపోట్లు, ఉద్యమాలు, పోరా టాలు కొత్తకాదు. ప్రజా సమస్యలను ప్రతిపక్ష హోదాలో ఎండ గడుతాం. ప్రజలకు నిరంతరం అందుబా టులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తాం. అందులో భాగంగానే ఈనెల 29న వనపర్తిలో రైతు నిరసన సదస్సు నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తోపాటు పలువురు నేతలు పాల్గొననున్నారు.

భార్య కాపురానికి రావడం లేదని..

- భార్య, అత్తపై వేట కొడవలితో దాడి
- ఒకరి పరిస్థితి విషమం

దేవరకద్ర, అక్టోబర్ 27 : భార్య కాపురానికి రావడం లేదనే కోపంతో భార్య, అత్తపై వేట కొడవలితో దాడి చేసిన ఘటన దేవరకద్ర మండలంలో చోటుచే సుకున్నది. ఎస్సై నాగన్న కథనం ప్రకారం.. మండలంలోని గుడిబండకు చెందిన బోయ బాబు, నిర్మలమ్మ దంపతుల కుమార్తె లక్ష్మమ్మను మదనాపూర్ మండలం కొన్నూ రుకు చెందిన కుర్మయ్యకు ఇచ్చి తొమ్మిదేండ్ల కిందట వివాహం చేశారు. వీరు జీవ నోపాధి కోసం హైదరా బాద్‌లో కూలీ పని చేస్తున్నారు. కొన్ని రోజుల కిందట లక్ష్మమ్మ గుడిబండకు వచ్చి ఇక్కడే ఉంటున్నది. కుర్మయ్య పిలిచినా వెళ్లక పోవడంతో ఆదివారం ఉదయం 10గంటల సమయంలో కుర్మయ్య అత్తగారింటికి వచ్చి భార్యను వెంట రావాలని అడిగాడు. అందుకు ఆమె ఒప్పుకోక పోవడంతో మాట మాట పెరిగి కోపంతో కుర్మయ్య తన వెంట తెచ్చుకున్న వేట కొడవలితో విచక్షణా రహితంగా అత్త నిర్మలమ్మ, భార్య లక్ష్మమ్మపై దాడి చేశాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గాయపడిన వారిని చికిత్స కోసం మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తర లించారు. కాగా, నిర్మలమ్మ పరిస్థితి విషమంగా ఉందని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పల్లెప్రకృతి వనంలో చెట్లు నరికివేత

విక్రయానికి ట్రాక్టర్‌లో నింపిన కట్టెలు

బిజినేపల్లి, అక్టోబర్ 27 : మండలంలోని గుడ్లనర్వలో పల్లెప్రకృతి వనంలో ఉన్న చెట్ల ను ఎలాంటి తీర్మానాలు లేకుండా నరికివేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి వివిధ రకాల మొక్కలను నాటారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మొక్కలు ఆరోగ్యానికి హాని చేస్తాయన్న సాకుతో ఉన్న తాధికారులకు సమాచారం లేకుండా చెట్లను నరికి వేస్తున్నారు. ఫారెస్ట్ అధికారుల అనుమతి లేకుండానే నరి కిి చెట్లను విక్ర యించి నట్లు గ్రామ స్థులు ఆరో పిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ఖతలప్పను వివరణ కోరగా, పోనోకార్పస్ చెట్లు ఉండడం వల్ల శ్వాసకోస వ్యాధులు వస్తున్నాయన్న ఉద్దేశంతో ప్రభుత్వమే తొలగించాలని చెప్పడం జరి గిందని, వాటి స్థానాల్లో పండ్లు, పూల మొక్కలు నాటాలని ఆదేశాలున్నట్లు తెలిపారు.



దుద్యాల మండలం రోటిబండతండాలో మాట్లాడుతున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- ఎవ రెన్ని కుట్రలు చేసినా ఫార్మా సిటీని అనుమ తించేది లేదు
- భూములివ్వమంటే రైతులను చావ కొడతారా?
- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద రెడ్డి
- బాధిత రైతులతో భేటీ

కోస్గి, అక్టోబర్ 27 : ఫార్మా కంపెనీని ఎట్టిపరిస్థితిల్లో అనుమతించేది లేదని.. ఎవ రెన్ని బెదిరిం పులకు పాల్పడినా రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియో జకవర్గంలో ఫార్మా సిటీ కోసం రోటిబండ తండాలో సర్వే కోసం శనివారం అధికారులు వెళ్లడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రాణాలు పోయినా భూములు ఇవ్వమని రైతులు తెగేసి చెప్పారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత రెచ్చిపోయి అధికారులు, పోలీసుల ముందే కులం పేరుతో దూషించి బూతు పురాణం మొదలు పెట్టాడు. ఇంత జరు గుతున్నా అధికారులు స్పందించక పోవడంతో కాంగ్రెస్ నేతను గ్రామస్తులు బంధించారు. తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో రెచ్చిపోయిన పోలీసులు రైతులపై లాఠీలతో విరు చుకుపడ్డారు. ఇష్టనుసారంగా చావబా దారు. ఆ ఘటనలో దాదాపు 10మందికి గాయాల య్యాయి. దీంతో గాయాలైన బాధిత రైతులను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నష్టం కలిగించే ఫార్మా వద్దని రైతులు లబోది బోమంటున్నా ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉన్న సీఎంకు అర్థంకాకపోవడంతో బాధాకరమన్నారు. మీ అందరికీ మేం అండగా ఉంటామని, ఎవరికీ భయప డొద్దు లేదన్నారు. ఈ ప్రాంతంలో ఫార్మాను అనుమ తించేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ బాధిత రైతులకు అండగా ఉంటుందని భ రోసా కల్పిం చారు. రైతులకు పార్టీ నాయకులతో కొట్టించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అధికారులు, పోలీసులు ఇదంతా చోద్యం చూస్తూ రైతులపైనే దాడులు చేయడం దురదృష్టకరమన్నారు. మళ్లీ భూములు ఇవ్వాలని ఏ కాంగ్రెస్ నాయకుడు వచ్చినా కేటీఆర్‌తో కలిసి ధర్నా చేపడుతామన్నారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేశ్‌రాజ్, చంద్‌పాషా, కోట్ల యాద గిరి, కోట్ల మైపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

- బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్లకు డబుల్ రేట్లు
- మహ్మదాబాద్ నుంచి కొనుగోలు చేసినట్లు బిల్లులు
- ఓ అధికారి, పంచాయతీ కార్యదర్శి కీలక సూత్రదారులు
- ఎమ్మెల్యే వద్దకు పంచాయితీ..

పారిశుధ్యం నిధులకు అవినీతి చెదలు

నవా బీపేట, అక్టోబర్ 27 : మండలంలోని గ్రామ పంచాయతీ నిధులకు అవినీతి చెదలు తగిలాయి. గ్రామాల్లోని వీధులను శుభ్ర పర్చేం దుకు కొను గోలు చేసే బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్లు, లిక్విడ్ కొను గోలులో గోల్‌మాల్ జరి గినట్లు తెలు స్తోంది. జిల్లా కేంద్రం నుంచి మెటీరియల్ తెచ్చినా.. మహమ్మదా బాద్ నుంచి కొను గోలు చేసినట్లు బిల్లులు సృష్టించి, రెండింతలు ధరలు వేసి ప్రతి నెలా డబ్బులు స్వాహా చేశారు. ఇందులో మండలంలోని ఓ అధికారి, కోస్గి మండలంలో పనిచేసే ఓ పంచాయతీ కార్యదర్శి కీలక సూత్రధారులుగా ఉన్నట్లు సమా చారం.

మండలంలోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పనులకు చేపట్టేందుకు ఆయా గ్రామ పంచాయతీ పాలక వర్గాల కార్యదర్శులు మెటీరియల్ కొను గోలు చేసి పనులు చేపడుతూ వస్తున్నారు. కాగా సర్పం చుల పదవీ కాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీ నిధుల విని యోగం ఇష్టారాజ్యంగా మారింది. ప్రత్యేక అధికారుల పాలనలో గత నాలుగైదు నెలల నుంచి మండలస్థాయిలోని అధికారి పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తెచ్చి పారిశుధ్యం మెటీరియల్ తాను చెప్పిన వద్దనే కొను గోలు చేయాలని హుకుం జారీ చేసినట్లు సంబం ధిత కార్యదర్శులే చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోని ఒక షాప్‌లో ఓ అధికారి నాణ్యత లేని మెటీరియల్ తక్కువ ధరకు తెచ్చి మండలంలోని సుమారుగా 25 జీపీలకు బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్లు, లిక్విడ్, తెల్ల సున్నం లాంటివి పంపిం చారు. ఈ తతంగం సుమారుగా ఐదారు నెలల నుంచి కొన సాగుతున్నది. బ్లీచింగ్ పౌడ రైతు నాణ్యతతో కూడిన బస్తాకు రూ.700 నుంచి 900వరకు ధర ఉంటుంది. కానీ ఇక్కడ బిల్లుల్లో ఒక్కో బస్తాకు రూ.1290 ధర వేసి బిల్లులు నిధులు డ్రా చేశారు. అలాగే ఫాగింగ్ మిషన్‌కు రూ.10వేలు ఉండగా రూ.16వేల బిల్లులు తీసుకున్నారు. లిక్విడ్, ఇతర సామగ్రికి సైతం అధిక ధర వేసి బిల్లులు డీపీవో కార్యాలయంలో అందజేసి డబ్బులు డ్రా చేశారు. మండలంలోని ఓ అధికారి తోపాటు కోస్గి మండలంలో పని చేసే ఓ పంచాయతీ కార్యదర్శి కలిసి నకిలీ బిల్లులు సృష్టించి డబ్బులు స్వాహా చేశారు. మహ్మదా బాద్‌లోని అంబా భవానీ ట్రేడర్స్‌లో కొనుగోలు చేసినట్లు బిల్లులు చేసి డబ్బులు డ్రా చేశారు. బిల్లులన్నీ అంబా భవానీ షాప్ ఖాతాలోకి పంచాయతీ కార్యదర్శులు డబ్బులు వేయగా ఇద్దరు ప్రధాన సూత్ర ధారులు డబ్బులు డ్రా చేసి మెటీరియల్ డబ్బులు చెల్లించి మిగతా ఎక్కువ వేసిన బిల్లులకు సంబం ధిం చిన డబ్బులను స్వాహా చేసినట్లు తెలు స్తోంది. కొను గోలు చేసింది ఒక దగ్గరైతే.. బిల్లులు మాత్రం మహ్మదా బాద్‌లో కొన్నట్లు రికార్డు చేశారు. అలా ప్రతినెలా రూ.2లక్షలు స్వాహా చేసినట్లు బిల్లులు చెబుతున్నాయి. ఇదే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకు కూడా కొంత మంది ఫిర్యాదు చేసినట్లు సమా చారం. దారు ణమేమిటంటే మహ్మదా బాద్‌లో అంబా భవానీ అనే షాపే లేనట్లు స్థానికులు చెబుతున్నారు. అదే గ్రామానికి చెందిన ఓ పంచాయతీ కార్యదర్శి(ప్రస్తుతం) కోస్గిలో పని చేస్తున్న వ్యక్తి నకిలీ బిల్లుల వ్యవహారంలో కీలకంగా వ్యవహరిం చినట్లు తెలు స్తోంది. ప్రతినెలా అవసరం లేకున్నా తక్కువ ధరకు మెటీరియల్ పంపించి, బలవంతంగా తమ జీపీల్లో దించి పోయారని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వాపో తున్నారు. మండల స్థాయి అధికారి ఒత్తిడి వల్లనే తాము బిల్లులు చెల్లించాల్సి వచ్చిందని చెబుతున్నారు. అలాగే కొన్ని గ్రామాలకు నూతనంగా కొను గోలు చేసిన సింగిల్‌ఫేజ్ మోటర్లకు సైతం రెక్కలొచ్చినట్లు తెలు స్తోంది. ఒక్కో మోటార్ ధర రూ.25 వేల నుంచి 30 వేలు ఉండగా, ఏకంగా రూ.40వేలకు పైగా బిల్లులు వేసి డ్రా చేశారు. ఈ విషయమై ఎంపీవో భద్రునాయ కుు వివరణ కోరగా ఆయా జీపీల కార్యదర్శులే మెటీరియల్ కొను గోలు చేశారని, తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారు. దీనిపై ఎంపీడీవో జయరాంనాయ కుు వివరణ కోరగా ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతా ధికారులకు తెలియజేసి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



హజిలాపూర్ జీపీలో నిల్వ చేసిన బ్లీచింగ్ పౌడర్

నిధుల వినియోగంపై ఎమ్మెల్యే ఆరా..

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ నిధుల వినియో గంలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నదన్న విషయం తెలియడంతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నివేదిక కోరినట్లు తెలిసింది. గడిచిన పది నెలల కాలంలో బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్లు, లిక్విడ్, సింగిల్‌ఫేజ్ మోటర్ల కొను గోలుకు సంబంధించి సమాచారం ఇవ్వాలని ఆదేశిం చినట్లు సమా చారం. అలాగే మెటీరియల్ కొనుగోలు చేసిన అంబాభవానీ ట్రేడర్స్‌కు సంబంధిం చిన సమాచారం ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది. జడ్చర్ల నియో జకవర్గ కేంద్రంలో శుక్రవారం జరిగిన ఉపా ధిహామీ పనుల సమీక్ష అనంతరం ఈ విషయమై అధికారులతో మాట్లాడి ఆరా తీసినట్లు తెలు స్తోంది.

బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి

- ఆత్మహత్యకు కార ణమైన వారిపై చర్యలు తీసుకోవాలి
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్

మల్దకల్, అక్టోబర్ 27 : మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక వడ్డె రాజేశ్వరి(16) ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బిజ్వారంలో మృతురాలు రాజేశ్వరి కుటుం బాన్ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగారు గొలుసు దొంగిలించిందని మైనర్ బాలిక రాజేశ్వరిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బెదిరించడంతో ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. బంగారు దొంగతనం జరిగిన చోటు కాకుండా మల్దకల్ స్టేషన్‌లో కేసు పెట్టడం ఏమిటని ప్రశ్నిం చారు. ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పిం చారు. ఈ విషయమై జాతీయ మానవ హక్కుల సంఘానికి, హోం సెక్ర టరీని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. నిందితులను అరెస్టు చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉమ్మడి పాల మూరు జిల్లా పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు సుభాన్, ప్ర ధాన కార్యదర్శి బాలయ్య, కార్యదర్శులు లక్ష్మన్న, మహదేవ్, వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్